362) బౌళి

ప॥ తొల్లి యెట్లుండెనో తాను నెట్టుండునో తాను । యిల్లిదె నట్టానడమ నింతేసి మెరసీ॥

చ॥ పుట్టినప్పుడే దేహి బుద్ధు లేమీ నెఱుగడు । యిట్టె లోకుల జూచి యింత నేరిచె ।
ముట్టుకొన్న యింద్రియాల ముదిసి ముదిసి రాగా । తట్టువడి తనమేను తానే మరచె ॥

చ॥ మనజుడైనప్పుడే తా మాటలేమి నెరగడు । జనులాడుకొనగానె సంగడి నేర్చె ।
దినదినభోగాలదృష్టాంతములెల్ల । అనుభవమై తన కడియాలమాయ ॥

చ। తచ్చి గలప్పుడే దైవము నెఱగడు । నిచ్చ నాచార్యునివల్ల నే డెఱిగి ।
అచ్చపుశ్రీవేంకటేశు డంతర్యామై యుండి । యిచ్చ గరుణించగాను యెక్కుడాయ దాను ॥